బుధవారం 24 జులై2024

ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

బుధవారం 24 జులై2024

1

## కేసీఆర్‌కు మరో షాక్....బీఆర్ఎస్ ఎల్పీకి ఐదుగురు ఎమ్మెల్యేలు, ఒక ఎమ్మెల్సీ డుమ్మా



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 23: బీఆర్ఎస్ పార్టీ ఎల్పీ మీటింగ్ ఏర్పాటు చేసిన కేసీఆర్ కు బిగ్ షాక్ తగిలింది.. మంగళవారం మధ్యాహ్నం బీఆర్ఎస్ భవన్ లో కేసీఆర్ పార్టీ మీటింగ్ పెట్టారు. ఈ సమావేశానికి ఐదుగురు ఎమ్మెల్యేలు, ఓ ఎమ్మెల్సీ హాజరుకాలేదు. కేసీఆర్ అధ్యక్షన జరిగిన బీఆర్ ఎస్ ఎల్పీ సమావేశానికి ఎమ్మెల్యేలు మాణిక్యరావు, కొత్త ప్రభాకర్ రెడ్డి, బండారు లక్ష్మారెడ్డి, పద్మారావు గౌడ్, తలసాని శ్రీనివాస్ గౌడ్ తోపాటు ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి డుమ్మాకొట్టారు. దీంతో సమావేశానికి హాజరుకాని వారు పార్టీ మారుతున్నారా ఏంటి అనే సందేహాలు, చర్చ మొదలైంది.



బడ్జెట్‌కు ముందు.. నిర్మలమ్మ నోరు తీపి చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము. 2లో



గ్యాంగ్‌స్టర్‌తో ఐపీఎస్ అధికారి పెళ్ళాం జంప్..చివరికి ఏమైందంటే..? 3లో



ఇది "కుర్చీని కాపాడుకునే", "కాపీ పేస్ట్" బడ్జెట్.. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ సెటైర్లు.. 3లో



ఈ బడ్జెట్ అన్ని వర్గాలది.. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారడమే 3లో

# వికసిత్ భారత్ లక్ష్యంగా నిర్మలమ్మ పద్దు...

# బడ్జెట్ రూ.48.2లక్షల కోట్లు

కీలక ప్రకటనలు ఏవంటే..?

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూలై 23: వికసిత్ భారత్ లక్ష్య సాధన దిశగా మోదీ 3.%ా% సర్కార్ వేగంగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో మూడోవిడత ప్రభుత్వ తొలి బడ్జెట్‌లో నవ సూత్రావళిని ఆవిష్కరించింది. ఉద్యోగ, ఉపాధి కల్పనే వీటి లక్ష్యమని ఉద్ఘాటించింది. తొమ్మిది ప్రాధాన్యాంశాలను సమర్థంగా అమలు చేయడం ద్వారా అన్నివర్గాల ప్రజలకు విస్తృత అవకాశాలు కల్పిస్తామని ప్రకటించింది. ఈ మేరకు రూ. 48.2లక్షల కోట్ల అంచనాలతో 2024-25 ఆర్థిక సంవత్సరానికి పూర్తిస్థాయి వార్షిక పద్దును పార్లమెంటుకు సమర్పించింది.

మూడో విడత మోదీ సర్కార్ లక్ష్యాలను వివరిస్తూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పూర్తిస్థాయి బడ్జెట్‌ను పార్లమెంటుకు సమర్పించారు. వరుసగా ఏడోసారి వార్షిక పద్దును ప్రవేశపెట్టిన ఆమె వికసిత్ భారత్ లక్ష్యసాధనలో భాగంగా అన్ని రంగాల్లో ఉద్యోగ, ఉపాధి కల్పనకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. ఈ మేరకు రూ. 48.21 లక్షల కోట్ల అంచనాలతో వార్షిక పద్దును ప్రవేశపెట్టారు.

ఈ వార్షిక బడ్జెట్?లో రెవెన్యూ రాబడులు 31.3లక్షల కోట్లుగా పేర్కొన్న ఆర్థిక మంత్రి, మూలధన రాబడులను రూ.16.9 లక్షల కోట్లుగా వివరించారు. రెవెన్యూ వ్యయాన్ని రూ.37.1 లక్షల కోట్లుగా వివరించిన మంత్రి మూలధన వ్యయం రూ.15లక్షల కోట్లు అని పేర్కొన్నారు. రెవెన్యూ లోటు జీడీపీలో 4.9 శాతంగా ఉంటుందని వివరించారు. బడ్జెట్‌లో అత్యధికంగా రక్షణ రంగానికి రూ.4,54,773 కోట్లు ప్రతిపాదించారు.

**ఈ అంశాలపైనే ఫోకస్**




ఇక తొమ్మిది ప్రాధాన్య అంశాల ఆధారంగా ఈ కేంద్ర బడ్జెట్‌ను రూపొందించారు. వ్యవసాయ రంగంలో ఉత్పాదకత, ఉద్యోగ కల్పన- నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక రంగం, పరిశోధన- ఆవిష్కరణలు, తయారీ-సేవలు, తర్వాత తరం సంస్కరణలు అంశాలను ప్రాధాన్యంగా తీసుకున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. ఈ ప్రాధాన్యాలను నెరవేర్చే దిశలో స్పష్టమైన మార్పులు కనిపించేలా ఈ బడ్జెట్‌లో కేటాయింపులు ఉంటాయని అన్నారు. గత ప్రకటనలను బలోపేతం చేయడం సహా సమర్థంగా అమలు చేసేలా ఈ బడ్జెట్‌లో కేటాయింపులు ఉంటాయి. వికసిత్ భారత్ లక్ష్యాన్ని వేగంగా చేరుకునే ప్రయాణంలో భాగంగా ఈ చర్యలు ఉంటాయి.

**వాటికే పెద్దపీట**

వ్యవసాయ రంగంలో ఉత్పాదకతను భారీగా పెంచేందుకు మొదటి ప్రాధాన్యం ఇచ్చారు నిర్మల సీతారామన్?. వచ్చే ఐదేళ్లలో సుమారు నాలుగు కోట్ల ఉద్యోగాలను లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించిన మంత్రి సామాజిక న్యాయాన్ని బలోపేతం చేసేందుకు పలు చర్యలను ప్రతిపాదించారు. పట్టణాభివృద్ధి, ఇంధన భద్రతకూ పెద్దఎత్తున నిధులు కేటాయించారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాల కల్పనకు పలు ప్రతిపాదనలు చేశారు. నూతన ఆవిష్కరణలు, పరిశోధన, అభివృద్ధికి సంబంధించిన ప్రాధాన్యాలను వివరించిన మంత్రి వికసిత్ భారత్ లక్ష్య సాధనలో భాగంగా భవిష్యత్ సంస్కరణలకు కూడా పెద్దపీట వేస్తామన్నారు.

**మౌలికరంగంలో భారీగా పెట్టుబడులు**

మౌలిక రంగంలో ప్రైవేటు పెట్టుబడులను భారీగా పెంచడమే లక్ష్యంగా బడ్జెట్‌లో చర్యలు చేపట్టినట్లు వివరించిన ఆర్థిక మంత్రి మూలధన వ్యయం కింద రూ.11 లక్షల కోట్లు ప్రతిపాదించారు. మౌలిక రంగానికి ఆర్థికంగా పూర్తి భరోసా ఇస్తామన్న రాష్ట్రాలకు సైతం వాటి అభివృద్ధి ప్రాధాన్యాలకు అనుగుణంగా మద్దతు ఇస్తామని చెప్పారు. దీర్ఘకాలిక రుణాలకు వడ్డీ రాయితీలో భాగంగా లక్షా 50 వేల కోట్లు కేటాయించారు.

**కేంద్ర బడ్జెట్‌లో షాకింగ్ నిర్ణయం...**

**పెరగనున్న ఈ వస్తువుల ధరలు**

పార్లమెంట్‌లో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్ ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా బడ్జెట్ ప్రసంగంలో ఆమె మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా పలు ప్లాస్టిక్ ఉత్పత్తులపై కస్టమ్స్ డ్యూటీని 25 శాతానికి పెంచుతున్నట్లు తెలిపారు. అలాగే టెలికాం పరికరాలపై కస్టమ్స్ డ్యూటీ 10 నుంచి 15 శాతానికి పెంచారు. ఫెర్టిలైజర్, పురుగుల మందుల తయారీలో ఉపయోగించే అమ్మోనియం నైట్రేట్ పై కస్టమ్స్ డ్యూటీని పెంచింది. దీంతో రానున్న రోజుల్లో ప్లాస్టిక్ కు సంబంధించిన వస్తువుల ధరలు పెరుగుదలకు అవకాశం ఉంది. అలాగే ఫర్టిలైజర్స్, ఇతర పురుగుల మందుల ధరలు పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేశారు....

**బడ్జెట్ ఎఫెక్ట్.. తగ్గనున్న ఈ వస్తువుల ధరలు**

పార్లమెంట్‌లో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్ ప్రవేశ పెట్టారు. ఈ బడ్జెట్ లో అందరూ ఊహించినట్లుగానే పలు కీలక ఉత్పత్తులపై కేంద్ర ట్యాక్స్, జీఎస్టీని తక్కువ చేసింది. అలాగే పలు ముఖ్యమైన వాటిపై పూర్తిగా కేంద్ర పన్నును రద్దు చేసింది. దీంతో దేశవ్యాప్తంగా పలు వస్తువుల ధరలు తగ్గనున్నాయి.ధరలు తగ్గే వస్తువులు ఇవే..లి మందులు, వైద్య పరికరాలు,లిమొబైల్ ఫోన్లు, ఛార్జర్లు,లిసోలార్ ప్యానెళ్ల,లిదిగుమతి చేసుకునే బంగారం వెండి,లిసముద్రపు ఆహారం, లిలెదర్, టెక్స్ టైల్స్, చెప్పులు, షూస్, దుస్తులు, బ్యాగుల ధరలు తగ్గే అవకాశం ఉంది.

(కేంద్ర బడ్జెట్‌కు సంబంధించి మరిన్ని వార్తలు- 2, 3 పేజీల్లో...)


### ఇది వికసిత్ భారత్ బడ్జెట్ కాదు ...

## కుర్చీ బచావో బడ్జెట్ : సీఎం రేవంత్ రెడ్డి



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 23: కేంద్ర బడ్జెట్‌ట్‌లో రాష్ట్ర ప్రస్తావన లేకపోవడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర ఏర్పాటును అవమానించిన ప్రధాని మోదీ మొదటి నుంచి రాష్ట్రంపై కక్ష చూపిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర మంత్రులతో కలిసి ఇప్పటికే 18 సార్లు కేంద్రాన్ని కలిసి విజ్ఞప్తి చేసినా, రాష్ట్రానికి అన్యాయమే చేశారని విమర్శించారు.రాష్ట్ర ప్రజలు నిర్ణయం వల్లే మోదీ ప్రధాని అయ్యారన్న సీఎం, 35 శాతం ఓట్లు, 8 సీట్లిచ్చిన ప్రజల పట్ల కృతజ్ఞత చూపించలేదని దుయ్యబట్టారు. రాష్ట్ర హక్కులపై రేపు అసెంబ్లీలో చర్చించి తీర్మానం చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. 8 మంది కాంగ్రెస్ ఎంపీలు కేంద్రానికి నిరసన తెలుపుతారని స్పష్టం చేశారు.

## సాయన్న కుటుంబానికి అండగా ఉంటాం: కేటీఆర్




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 23: తెలంగాణ అసెంబ్లీలో మంగళవారం లాస్య నందిత సంతాప తీర్మానంపైన కేటీఆర్ కామెంట్స్ చేసారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే దివంగత సాయన్న నిబద్ధతతో కలిసి పనిచేసిన వ్యక్తి అని., సాయన్న కోరినట్టు కవాడిగూడ నుంచి లాస్యను గెలిపించుకున్నము., సాయన్న మరణం నుంచి అప్పడప్పుడే కోలుకుంటున్న ఆ కుటుంబం మరోసారి విషాదకరమైన వార్త వినాల్సి వచ్చింది. సాయన్న కుమార్తె లాస్య నందిత కూడా యాక్సిడెంట్ కు గురై చనిపోవటం అత్యంత ఆవేదన కలిగించిన అంశం అంటూ పేర్కొన్నాడు. ఏడాదిలోపే తండ్రి, కూతురు మరణించటమంటే ఆ వార్త వినటానికే ఎంతో ఆవేదనగా ఉంటుం దని, అలాంటిది ఆ కుటుంబం ఈ పరిస్థితిని ఎలా ఎదుర్కొందో తలచుకుం టేనే బాధ అవుతుందంటూ అయన పేర్కొన్నారు.సాయన్న కుటుంబానికి అండగా ఉంటామని కెసిఆర్ ఇదే శాసనసభలో హామీ ఇచ్చారు.

## ముగిసిన బీఏసీ సమావేశం.. 25న బడ్జెట్.. 31 వరకు సభ



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 23: తెలంగాణ అసెంబ్లీ ఆవరణలో ఉన్న స్పీకర్ చాంబర్ లో బీఏసీ (బిజినెస్ అడ్వైజరీ కమిటీ) తాజాగా సమావేశమైంది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్లు, బీఆర్ఎస్ పార్టీ నుంచి హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి, బీజేపీ నుంచి మహేశ్వర్ రెడ్డి, సీపీఐ నుంచి కూనంనేని సాంబశివరావు, ఎంఐఎం నుంచి బలాలలు హాజరయ్యారు. ఇక మంగళవారం జరిగిన సమావేశంలో కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతిపట్ల శాసనసభ సంతాపం నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి కెటిఆర్ ప్రసంగించారు. ఆమె మృతికి సంతాపంగా హాల్ లోని సభ్యులందరూ 2 నిమిషాల పాటు మౌనం పాటించారు. చివరగా అసెంబ్లీని రేపటికి వాయిదా వేశారు. ఇక ఆపై జరిగిన బీఏసీ సమావేశంలో.. ఈ నెల 31 వరకు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. ఇక తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు 8 రోజుల పాటు జరగనున్నాయి. నేడు అసెంబ్లీలో రైతు రుణమాఫీపై చర్చ జరగనుంది. ఆ మరుసటి రోజు గురువారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు.

## ఆపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ అండ: ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 23: పేదలకు ఆపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. గోల్నాక డివిజన్ కు చెందిన సయ్యద్ జాంగీర్ అనారోగ్యంతో బాధ పడుతూ నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. సదరు బాధితుడికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.1లక్షా75 వేల విలువగల పత్రం మంజూరు కాగా మంగళవారం ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ బాధితుడి కుటుంబసభ్యులకు అందజేశారు.

### బేషరతుగా పంట రుణమాఫీ, గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వాలి...

## బీఆర్ఎస్ నేతల నిరసన



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 23: రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి షరతులు విధించకుండా పంట రుణమాఫీని అమలు చేయాలని, అలాగే గ్రామ పంచాయతీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. మంగళవారం అసెంబ్లీకి బయలుదేరే ముందు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీనియర్ నేతలు హరీష్‌రావు, జగదీష్ రెడ్డి తదితరులతో సహా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గన్‌పార్క్ వద్ద సమావేశమై తెలంగాణ అమరవీరులకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ మంత్రి సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పంట రుణమాఫీ విషయంలో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ నిధుల కొరతతో పంచాయతీలకు సేవలు అందించడం చాలా కష్టమని అన్నారు. ఏడు నెలలు గడుస్తున్నా పంచాయతీలకు సరిపడా నిధులు రాలేదని, చాలా చోట్ల స్థానిక నాయకులు తమ వ్యక్తిగత డబ్బులు వెచ్చించి కొన్ని పనులు చేపట్టారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఎమ్మెల్యేలు గన్ పార్క్ వద్దకు చేరుకుని తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. పంట రుణమాఫీని సక్రమంగా అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందంటూ నినాదాలు చేశారు. అన్ని వరి రకాలకు కూడా ఎంఎస్పి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## బద్దలయ్యే అగ్ని పర్వతంలా ఉన్న...

### కవిత అరెస్ట్‌పై కేసీఆర్ సంచలన కామెంట్స్



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 23: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, కూతురు కవిత అరెస్ట్‌పై మాజీ సీఎం కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం జరిగిన బీఆర్ఎస్ ఎల్పీ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ.. రాజకీయ కక్షతోనే నా కూమార్తెను జైల్లో పెట్టారని ఆరోపించారు. సొంత బిడ్డ జైల్లో ఉంటే కన్న తండ్రిగా నాకు బాధగా ఉండదా.. ప్రస్తుతం నేను సలసల మరిగిపోయే అగ్ని పర్వతంలా ఉన్నానని కేసీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇక, ఎమ్మెల్యేలు వరుసగా పార్టీ వీడటంతో బీఆర్ఎస్ క్లిష్ట పరిస్థితుల్లో ఉందన్న వ్యాఖ్యలకు సైతం గులాబీ బాస్ కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీకి క్లిష్ట పరిస్థితులు ఏమి లేవని, ఇంతకంటే ఇబ్బందికర పరిస్థితుల్లోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మొన్నటి వరకు నలుగురు ఎమ్మెల్యేలే ఉన్న కాంగ్రెస్ అధికారంలోకి రాలేదా అని తిరిగి ప్రశ్నించారు. అధికారంలో కంటే అపొజిషన్‌లో ఉన్నప్పుడే ఎమ్మెల్యే బాగా ఎదుగుతారని అభిప్రాయం వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చి ఏడు నెలలైనా కాంగ్రెస్ పాలనపై పట్టు సాధించలేకపోయిందన్నారు. పాలనపై దృష్టి పెట్టకుండా గత ప్రభుత్వాన్ని అభాసుపాలు చేసే పనిలోనే ఉన్నారని చురకలంటించారు. మొన్నటి వరకు ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో శాంతిభద్రతలు ఎందుకు తప్పుతాయని నిలదీశారు. ఎక్కడో ఉన్న వారిని చేరదీసి మంచి నేతలను చేసి పదవులు ఇస్తే.. వాళ్లు మాత్రం పదవులు అనుభవించి పార్టీ వీడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ వదిలి వెళ్లే వారి గురించి ఆలోచించాల్సిన అవసరం లేదని కేసీఆర్ పార్టీ శ్రేణులకు తేల్చి చెప్పారు.

ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

బుధవారం 24 జులై2024




## అంగప్రదక్షిణం, శ్రీవాణి టికెట్లను విడుదల చేసిన టీటీడీ

ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, జూలై 23: తిరుమల, తిరుపతి దేవస్థానం అక్టోబర్ కోటాకు సంబంధించిన అంగప్రదక్షిణం, శ్రీవాణి టికెట్ల ను మంగళవారం విడుదల చేసింది. వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా అక్టోబరు నెల ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను మంగళవారం మధ్యాహ్నం 3గంటలకు విడుదల చేసింది. రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లు అక్టోబరు నెలకు సంబంధించిన కోటాను నేడు 24న ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్ లో విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. తిరుమల, తిరుపతిలలో అక్టోబరు నెల గదుల కోటాను నేడు 24న మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేస్తామని అధికారులు వెల్లడించారు.



## బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలం 25న మేడిగడ్డ పర్యటనకు వెళ్తాం : హరీశ్‌రావు

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 23: రేపు గురువారం 25న అసెంబ్లీలో బడ్జెట్ అనంతరం.. అదేరోజు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలంతా మేడిగడ్డ పర్యటనకు బయలుదేరుతుందని.. 26న కన్నెపల్లి పంప్‌హౌస్‌ను సందర్శించనున్నట్లు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రకటించారు. మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, కోవా లక్ష్మి, విజయుడు, ఎమ్మెల్సీ సురభి వాణిదేవితో కలిసి తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీకి చెరో ఎనిమిది సీట్లలో గెలిపిస్తే.. బడ్జెట్‌లో తెలంగాణకు గాడిదగుడ్డు ఇచ్చారన్నారు. నేడు పార్లమెంట్‌లో కాంగ్రెస్,



బీజేపీ ఎంపీలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలపాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎల్పీ సమావేశం కేసీఆర్ అధ్యక్షతన 3గంటల పాటు జరిగిందన్నారు. శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా మధుసూధనచారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ఎల్పీ మిగతా కార్యవర్గాన్ని త్వరలో ప్రకటిస్తామన్నారు. ఈ నెల 25న అసెంబ్లీలో బడ్జెట్ అనంతరం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ బృందం మేడిగడ్డకు బయలుదేరుతుందన్నారు. 26న మేడిగడ్డ, కన్నెపల్లి పంప్‌హౌస్‌ను సందర్శించనున్నట్లు తెలిపారు. లక్షల క్యూసెక్కుల నీరు గోదావరిలో వృథాగా పోతున్నా ప్రభుత్వం పంపుల ద్వారా ఎత్తిపోయడం లేదని విమర్శించారు. మిడ్ మానేరు, కొండ పోచమ్మ సాగర్, రంగ నాయక సాగర్‌లో నీరు నింపి రైతుల పొలాలకు తరలించాలని ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచుతామన్నారు.

## ఆ రెండు బిల్లులకు... ఏపీ అసెంబ్లీ ఆమోదం



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, జూలై 23: ఏపీలో అధికార మార్పిడికి కారణంలో ఒకటైనా భూ యాజమాన్య హక్కు చట్టం రద్దుకు ఏపీ శాసనసభ ఆమోదం తెలిపింది. ఏపీ శాసన సభ సమావేశాల రెండోరోజు మంగళవారం రెండు బిల్లులను ప్రవేశపెట్టింది. ఇందులో ఒకటి భూ యాజమాన్య హక్కు చట్టాన్ని రద్దుతో పాటు ఆరోగ్య వర్సిటీ పేరు మార్పునకు ఆమోదం తెలిపింది.విజయవాడలోని ఆరోగ్య వర్సిటీకీ ఎన్టీఆర్ పేరును పునరుద్ధరిస్తూ బిల్లుకు సభ్యులు ఆమోదం పలికారు. ఈ మేరకు రెండు బిల్లులకు ఆమోదం పొందినట్లు స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడించారు. అయితే ఒక్క ఇంగ్లిష్ పదం లేకుండా బిల్లులు ఆమోదం పొందినట్లు ప్రకటన చేయడం పట్ల సభ్యులు స్పీకర్‌ను అభినందించారు.కాగా మొదటి రోజు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్, వైసీపీ సభ్యులు సభకు హాజరై పది నిమిషాల్లోనే వాకౌట్ చేసి వెళ్లిపోయారు. రెండోరోజు సభ్యులు ఎవరూ కూడా సభకు హాజరు కాలేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమావేశంలో పాల్గొన్నారు.

## ఏపీ హైకోర్టుకు వైఎస్ జగన్.. ప్రతిపక్ష నేత హొదా కోసం పిటిషన్

ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, జూలై 23: వైఎస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. ఏపీ అసెంబ్లీ లో తనకు ప్రతిపక్ష నేత హొదా ఇవ్వాలని స్పీకర్‌ను ఆదేశించాలని మంగళవారం పిటిషన్ దాఖలు చేశారు.సభలో ప్రతిపక్షంలో ఎవరు ఎక్కువ సభ్యులు ఉంటే వారికి ప్రతిపక్ష హొదా ఉంటుందని సూచిస్తూనే తనకు ప్రతిపక్ష నేత హొదా ఇవ్వాలని కోరారు. ఏపీ శాసనసభలో పార్లమెంటరీ



సాంప్రదాయాలను పాటించడం లేదని, తనకు ప్రతిపక్ష నేతగా హొదా ఇవ్వాలని లేఖ రాసినా ఇవ్వలేదని ఆరోపించారు.రెండు నెలల క్రితం జరిగిన ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా ఓటమి పాలైంది. 151 స్థానాల నుంచి ఈ ఎన్నికల్లో కేవలం 11 స్థానాలకు మాత్రమే పరిమితమైంది. ఏపీలో మొత్తం 175 అసెంబ్లీ స్థానాలు, 25 పార్లమెంట్ స్థానాలుండగా మొన్నటి ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేనకు కలిపి 164 స్థానాలు దక్కించుకున్నాయి.

## ప్రధాని, ఆర్థిక మంత్రికి ధన్యవాదాలు...చంద్రబాబు



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, జూలై 23:కేంద్రం మంగళవారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాధాన్యం ఇవ్వడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హర్షం ప్రకటించారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా స్పందిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ధన్యవాదాలు తెలిపారు.

రాష్ట్ర అవసరాలను గుర్తించి 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను సాధారణ బడ్జెట్ లో రాజధాని అమరావతి, పోలవరం, పారిశ్రామిక రంగాలతో పాటు వెనుకబడ్డిన ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి సారించినందుకు ఏపీ ప్రజల తరుఫున ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం అందించిన ఈ తోడ్పాటు ఏపీ భవిష్యత్ పునర్నిర్మాణానికి ఎంతగానో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. ఈ ప్రగతిశీల, విశ్వాసాన్ని పెంచే ఈ బడ్జెట్ సమర్పించినందుకు నేను మిమ్మల్ని అభినందిస్తున్నానని పేర్కొన్నారు.

## విద్యా వ్యవస్థలో సమూల మార్పులు చేస్తున్నాం: భట్టి విక్రమార్క

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 23: విద్యా వ్యవస్థలో సమూల మార్పులు చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాల స్థాయిలో మంచి వాతావరణం తెస్తామని, మూడోతరగతి వరకు అదే గ్రామంలో పాఠశాల ఉంటుందన్నారు భట్టి విక్రమార్క. అంగన్ వాడి అయాలతోపాటు విద్యాబోధన కోసం ప్రత్యేక టీచర్లు అని, ప్రతి పది గ్రామాలకు ఒక రెసిడెన్షియల్ స్కూల్ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి మండలానికి మూడు సమీకృత రెసిడెన్సిల్ పాఠశాలలు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా.. 4 వ తరగతి నుంచి



రెసిడెన్సియల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామన్నారు భట్టి విక్రమార్క.10 వ తరగతి వరకు పూర్తి ఉచిత విద్య అందిస్తామని ఆయన తెలిపారు. రాత్రి కి అక్కడ ఉండలేని పిల్లలను ఇళ్లకు పంపేందుకు సౌకర్యాలు ఉంటాయని, వాహనాల ఏర్పాటు చేసి రవాణా సౌకర్యం ఉంటుందని, ఒక్కో పాఠశాలకు రూ 80 %శీ% 100 కోట్లు అంచనా వేస్తున్నామన్నారు. ఒక్కో పాఠశాలకు భూమి అందుబాటును బట్టి 25 ఎకరాల వరకు ఉంటుందని, బాసర ఐఐఐటీ లో మాదక ద్రవ్యాలు దొరకడం దురదృష్టకరమన్నారు. దానిపైన విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని భట్టి విక్రమార్క వెల్లడించారు.

## ఇది దేశ హిత బడ్జెట్ ...బండి సంజయ్

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూలై 23: ఇది దేశ హిత బడ్జెట్ అని, మోదీ విజనరీకి అద్దం పట్టేలా ఉందన్నారు కేంద్ర హొంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బండి సంజయ్ స్పందిస్తూ.. నాగలికి రెండు ఎడ్ల మాదిరిగా అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో ఉండేలా నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని బీజేపీ ప్రభుత్వం గొప్ప బడ్జెట్ ను రూపొందించింది. భారతదేశ ఉజ్వల భవిష్యత్తుకు ప్రతీకగా ఉంది. 2047 నాటికి ఆర్దిక ప్రగతిలో భారత్ ను నెంబర్ వన్ గా చూడాలనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విజనరీని సాకారం చేసే దిశగా బడ్జెట్ ను రూపకల్పన జరిగింది. బడ్జెట్ లో ఏకంగా 11 లక్షల 50 కోట్ల రూపాయలను మౌలిక రంగాల అభివృద్ధికి కేటాయించడం గొప్ప విషయం. దేశంపట్ల కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి ఉన్న కమిట్ మెంట్ కు



నిదర్శనమన్నారు బండి సంజయ్.

## సమతుల్య బడ్జెట్.. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూలై 23: కేంద్రంలో ఎన్డీయే నేతృత్వంలోని మోడీ ప్రభుత్వం ఆత్మనిర్భర భారత్? నిర్మాణమే లక్ష్యంగా బడ్జెట్? ప్రవేశపెట్టిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఈసందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ%౫% దేశీయ ఉత్పత్తిని పెంపొందించడానికి, మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి వారికి పన్ను ఆదా ప్రకటించిందని ఆయన తెలిపారు. వీధి వ్యాపారుల నుంచి మొదలు రైతులు, పారిశ్రామికవేత్తల వరకు అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చే విధంగా ఆర్థిక మంత్రి నిర్మల బడ్జెట్ ప్రవేశపెట్టారని ఆయన తెలిపారు. సబ్ కే సాథ్ సబ్ కా వికాస్ లో భాగంగా.. -పేదలను శక్తివంతం చేయడం, అన్నదాత ఉత్పాదక సామర్థ్యాలను పెంచేలా కేంద్రం నిర్ణయం తీసుకుందని కిషన్ రెడ్డి అన్నారు.



## కేంద్ర బడ్జెట్ పై స్పందించిన కేటీఆర్..



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 23: కేంద్ర బడ్జెట్ పైన భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాజాగా స్పందించారు. ఇక తెలుగు కోడలు నిర్మలా సీతారామన్ తెలంగాణ రాష్ట్రానికి కూడా ఏమైనా భారీగా బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తారని ఆశించాం. కానీ దక్కింది శూన్యం రూ.48,21,000 కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ కేవలం కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పెద్దపీట వేశారని., బడ్జెట్ మొత్తంలో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి మరొకసారి దక్కింది గుండు సున్నానే అంటూ వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విజన చట్టంలో దాదాపు 35 హామీలపైన నిర్ణయం తీసుకోవాలని గతంలో కేసీఆర్ గారు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. అనేకసార్లు అభ్యర్థిస్తూ లేఖలు కూడా రాశాం. ములుగు యూనివర్సిటీకి అదనపు నిధులు, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ.. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఊసే లేదని., రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హొదా ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోలేవటం లేదని ఆయన వాపోయారు.

## వర్షపాతం, వరదల సన్నద్ధతపై సీఎస్ శాంతి కుమారి సమీక్ష

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 23: తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు తమ తమ జిల్లాల్లో తాత్కాలిక పునరావాస శిబిరాలను ఏర్పాటు చేసేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని హెచ్చరించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, అత్యవసర పరిస్థితుల్లో ఏ సమయంలోనైనా తనను సంప్రదించాలని అధికారులను కోరారు. రాబోయే మూడు రోజులలో 30-40 కి.మీ/గం గాలులతో పాటు వర్షం కురిసే అవకాశం ఉంది. జూలై 22, సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు కమిషనర్లు, పోలీసు సూపరింటెండెంట్‌లతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో భద్రాద్రి-కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి పటేల్, పంట నష్టం , ఇళ్ల నష్టంపై జిల్లా యంత్రాంగం ప్రాథమిక నివేదికను సమర్పిస్తున్నట్లు ప్రధాన కార్యదర్శికి తెలిపారు. , జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో వరదల కారణంగా ఇతర ఆస్తులు. జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం



(ఎన్‌డిఆర్‌ఎఫ్), రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్‌డిఆర్‌ఎఫ్) సిబ్బందిని జిల్లాలోని దుర్బల ప్రాంతాలలో ఉంచామని, ఏదైనా అత్యవసర పరిస్థితికి స్పందించడానికి ఆయన ప్రధాన కార్యదర్శికి తెలిపారు. పరిస్థితిని పర్యవేక్షించేందుకు మండలాల వారీగా బృందాలను ఏర్పాటు చేశామని, అభివృద్ధి చెందుతున్న వరద పరిస్థితిని సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు వీలుగా ప్రతి గ్రామంలో ఒక అధికారిని పరిస్థితిపై సమాచారం అందించాలని ములుగు జిల్లా కలెక్టర్ ప్రధాన కార్యదర్శికి తెలియజేశారు.

# బడ్జెట్‌కు ముందు.. నిర్మలమ్మ నోరు తీపి చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూలై 23: ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం పార్లమెంట్ లో 2024 బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న విషయం తెలిసిందే. ఉదయం 11 గంటలకు లోక్ సభలో బడ్జెట్ ప్రసంగం ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో బడ్జెట్ ప్రవేశపెట్టే ముందు రాష్ట్రపతి భవన్‌కు వెళ్లిన ఆర్థిక మంత్రి.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ను కలిసి బడ్జెట్ సమర్పణకు అనుమతి తీసుకున్నారు.ముందుగా మంగళవారం ఉదయం నార్త్ బ్లాక్‌లోని ఆర్థిక శాఖకు వెళ్లిన నిర్మలమ్మ అక్కడి నుంచి బహీఖాతా తీసుకువచ్చారు. ఎరుపు రంగులో ఉన్న బహీఖాతాలో బడ్జెట్ డాక్యుమెంట్లు ఉన్నాయి. బహీఖాతా పౌచ్‌లో ట్యాబ్లెట్ ఉన్నట్లు తెలుస్తోంది. బడ్జెట్ డాక్యుమెంట్లతో మంత్రి సీతారామన్ తన టీంతో కలిసి రాష్ట్రపతి భవన్‌కు వెళ్లారు. అక్కడ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు బడ్జెట్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా నిర్మలమ్మకు రాష్ట్రపతి నోరు తీపి చేశారు. స్వీటు తినిపించి గుడ్‌లక్ చెప్పారు.

# గ్యాంగ్‌స్టర్‌తో ఐఏఎస్ అధికారి పెళ్ళాం జంప్..

## చివరికి ఏమైందంటే..?



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 23: గుజరాత్ కేడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి రణ్‌జీత్ కుమార్ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్‌లో సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన భార్య సూర్య జై తమిళనాడుకు చెందిన ఓ గ్యాంగ్‌స్టర్‌తో పరిచయం ఏర్పడింది. తొమ్మిది నెలల క్రితం ఆ గ్యాంగ్‌స్టర్‌తో కలిసి ఆమె ఇంటి నుంచి పారిపోయింది. వీరిద్దరూ కలిసి జులై 11వ తేదీన తమిళనాడులోని ఓ బాలుడిని కిడ్నాప్ చేసేందుకు ట్రై చేశారు. మదురై పోలీసులు తక్షణమే రియాక్ట్ అయి.. బాలుడిని సేవ్ చేశారు. అప్పటి నుంచి గ్యాంగ్‌స్టర్, సూర్య జై కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు.

ఇక, ఈ క్రమంలోనే గత శనివారం ఆమె గాంధీనగర్‌లోని తన భర్త రణ్‌జీత్‌కుమార్ ఇంటికి వెళ్లింది. కానీ ఐఏఎస్ అధికారి ఆమెను ఇంట్లోకి రానివ్వకపోవడంతో.. మనస్తపానికి గురైన ఆమె విషం తాగిన సూర్య జై 108కు కాల్ చేసింది. ఆమెను స్థానిక ఆసుపత్రిలో చేర్చగా.. చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ ఘటనపై రణ్‌జీత్ తరపు న్యాయవాది రియాక్ట్ అవుతూ.. ఐఏఎస్ దంపతులిద్దరూ గతేడాది నుంచి దూరంగా ఉన్నారు.. రణ్‌జీత్ విడాకుల కోసం దరఖాస్తు చేస్తున్నట్లు తెలిపారు.. గత శనివారం భార్య ఇంటికి రాగా.. ఆమెను లోనికి రానివొద్దని పనివాళ్లకు చెప్పి ఆయన విడాకుల కేసుపై బయటకు వెళ్లాగా.. తిరిగి వచ్చేసరికి ఆత్మహత్యకు పాల్పడిందని వెల్లడించారు. కాగా, ఆమె మృతదేహాన్ని తీసుకునేందుకు కూడా ఐఏఎస్ అధికారి రణ్‌జీత్ కుమార్ నిరాకరించినట్లు తెలుస్తుంది.

# పరోటా షాపుకు పోటెత్తిన పోరగాళ్లు..తినడం కోసంమాత్రం కాదు.. మరి దేనికంటే..?



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 23: సోషల్ మీడియా పుణ్యమాని ఎక్కడెక్కడివో చూడాల్సి వస్తుంది. చీమ చిట్టుక్కుమన్నా సోషల్ మీడియాలో వైరల్ గా మారుతుంది. అలాగే ఫన్నీ వీడియోల దగ్గర నుంచి సోషల్ మేసేజ్‌లు, జంతువులకు సంబంధించినవి, ఫుడ్డుకు సంబందించినవి.. ఇలా చాలా రకరకాల వీడియోలు నెట్టింట దర్శనమిస్తున్నాయి. చాలా మంది ఈ సోషల్ మీడియా ద్వారా సెలబ్రేటీలుగా కూడా మారిపోయారు. కొంతమంది సినిమా ఛాన్స్‌లు కూడా అందుకుంటున్నారు. అంత పవర్ ఉంది సోషల్ మీడియాకు.. సామాన్యుల నుంచి చాలా మంది ఇప్పుడు సెలబ్రిటీస్ గా మారిపోయారు. ఇక ఇప్పుడు నెట్టింట ఓ వీడియో హల్ చల్ చేస్తోంది. ఈ వీడియోను నెటిజన్స్ ఎగబడి చూస్తున్నారు. అంతగా ఈ వీడియోలో ఏముందంటే..మాములుగా సోషల్ మీడియాలో అమ్మాయిల వీడియోలకు మంచి క్రేజ్ ఉంది. కొంతమంది అమ్మాయిలు పద్దతిగా డ్రస్ చేసుకొని వీడియోలు చేస్తూ అభిమానులను సంపాదిస్తుంటే మరికొంతమంది తమ అందాలతో ఫ్యాన్ ఫాలోయింగ్ ను పెంచుకుంటున్నారు. తాజాగా ఓ అమ్మాయికి సంబందించిన వీడియోనే వైరల్ అవుతుంది. ఈ వైరల్ వీడియోలో ఓ అందమైన యువతి పరోటాలు చేస్తూ కనిపించింది. రోడ్డు పక్కన ఓ అమ్మాయి రకరకాల పరోటాలు అమ్ముతుంది. చూస్తే పెద్ద క్యూ ఉంది. అరటిపండు పరోటా, ఎగ్ పరోటా అంటూ డిఫరెంట్ పరోటాలు అమ్ముతోంది ఆ అమ్మాయి. అయితే జనాలు అంతగా పోటెత్తేది పరోటాల కోసం అని అనుకుంటే మీరు ఎగ్గులో లెగ్గు వేసినట్టే.. మాములుగా పరోటాలు వేసే వారు ఎలా ఉంటారో మనకు ఓ అంచనా ఉంటుంది. కానీ ఇక్కడ పరోటాలు అమ్ముతుంది ఓ అమ్మాయి. పైగా అందాలు ఆరబోస్తూ ఆ పరోటాలు చేస్తూ కస్టమర్లను ఆకర్షిస్తుంది. స్టైలీష్ లుక్‌లో బోల్డ్ డ్రెస్సింగ్ స్టైల్‌లో పరోటాలు అమ్ముతుంది ఆమె. దాంతో ఆమెను చూడటానికి కుర్రాళ్ళు క్యూ కడుతున్నారు. ఆమె అందాన్ని చూస్తూ అలా ఉండిపోతున్నారు. ఇంత అందమైన అమ్మాయి ఇలా పరోటాలు అమ్మితే ఆ మాత్రం క్యూ ఉంటుంది అని నెటిజన్స్ ఈ వీడియోకు కామెంట్స్ చేస్తున్నారు. మరికొంతమంది ఈ అమ్మాయి అందం ముందు హీరోయిన్స్ పనికిరారు అంటూ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. ఇప్పుడు ఈ వీడియో వైరల్ అవుతుంది.

# చీపురులో పోషక విలువలు..! నవ్వకండి..

## వెరీ సీరియస్ మ్యాటర్..



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 23: ఇల్లు, వీధులలో ఉన్న చెత్తను ఊడ్చటానికి వినియోగించే చీపురు అంటే అందరికీ చిన్నచూపే. దానితో అవసరం తీరాక చీపురును తీసుకెళ్లి ఎక్కడో ఇంటి మూలన ఏ దిక్కూదివానం లేకుండా పడేస్తుంటారు కదా. కానీ చీపురులో కూడా పోషక విలువలు ఉన్నాయట. యూఎస్ కంపెనీ ఒరెగాన్ తయారు చేస్తున్న చీపురు కట్టపై ఉన్న కవర్‌లో న్యూట్రిషన్స్‌కు సంబంధించిన పెద్ద జాబితానే ఉంది. మనం ఏదైనా తినుబండారాల వస్తువులను కొన్నప్పుడు దానిమీద ఉన్నట్టుగానే క్యాలరీలు ఎన్ని..? చెక్కర ఎంత..? ఫ్యాట్ కంటెంట్ ఎంత..? కార్బొహైడ్రేట్స్ ఎన్ని..? వంటి వివరాలను చీపురు కట్టపైనా కూలంకశంగా ముద్రించడం గమనార్హం. చీపురు కట్ట కవర్ వెనుకాల న్యూట్రిషన్ ఫ్యాక్ట్స్ అని రాసి ఉన్న కాలమ్‌లో.. పది గ్రాములకు మొత్తం కొవ్వు నిల్వలు 13 శాతం, సోడియం 7 శాతం, మొత్తం కార్బొహైడ్రేట్స్ 6 శాతం, ఐరన్ 2 శాతం ఉన్నట్టు ముద్రించడం గమనార్హం. ఈ చీపురులో విటమిన్, కాల్షియం, పొటాషియం, షుగర్స్ వంటివి లేవు. అంతేగాక చీపురు తయారీకి వాడిన పదార్థాలుగా పచ్చజొన్న మొక్కలు, కనొలా ఆయిల్, సాల్ట్, కాసిన్ని నిమ్మముక్కలు అని ఉంది. ఇందుకు సంబంధించిన ఫోటోను 'రెడ్‌డిట్'లో ఓ యూజర్ పోస్ట్ చేయడంతో ఈ ఫోటో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది.

# కెనడాలో స్వామి నారాయణ్ ఆలయంపై మరోసారి దాడి.. ప్రధాని మోదీ వ్యతిరేక నినాదాలు




ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 23: కెనడాలో హిందూ ఆలయాలపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. ఎడ్మింటన్‌లోని బీఏపీఎస్ స్వామినారాయణ్ ఆలయంపై దుండగులు గ్రాఫిటీ పెయింట్ వేశారు. ప్రధాని మోదీ, భారత సంతతికి చెందిన ఎంపీ చంద్ర ఆర్య కెనడా వ్యతిరేకులు అంటూ ఆలయ గేటుపై రాశారు. దీనిపై కెనడాలోని విశ్వహిందూ పరిషత్ మండిపడింది. తీవ్రవాద భావజాలంతో కొందరు హెచ్చుమీరుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేసింది. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కెనడా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. మన దేశంలో శాంతిని ప్రేమించే హిందూ సమాజంపై ద్వేషాన్ని చిమ్ముతున్న తీవ్రవాద భావజాలానికి వ్యతిరేకంగా నిర్ణయాత్మకంగా వ్యవహరించాలని దేశంలోని అన్ని స్థాయిల ప్రభుత్వాలను కోరుతున్నామని ఎక్స్ వేదికగా కోరింది.స్వామి నారాయణ్ ఆలయం విధ్వంసాన్ని ఎంపీ చంద్ర మౌర్య ఖండించారు. ఎడ్మింటన్‌లో బీఏపీఎస్ స్వామి నారాయణ్ ఆలయం మళ్లీ ధ్వంసమైంది. ఖలిస్థానీ వేర్పాటువాదులు ఇలాంటి గ్రాఫిటీలు రాయడం ఇదే మొదటిసారి కాదు. గత కొన్నేండ్లుగా గ్రేటర్ టొరంటో, బ్రిటిష్ కొలంబియా, కెనడాలోని ఇతర ప్రాంతాల్లో ఉన్న హిందూ దేవాలయాలు ద్వేషపూరిత గ్రాఫిటీలతో విధ్వంసానికి గురవుతున్నాయని ఎక్స్‌లో పేర్కొన్నారు. కెనడాలోని హిందూ దేవాలయాలపై ఇలాంటి దాడులు తరచూ జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కుర్చీని కాపాడిన రెండు రాష్ట్రాలకే మేలు..

## ఖర్గే సంచలన వ్యాఖ్యలు



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూలై 23: దేశ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో ఎన్నో భారీ ప్రకటనలు చేశారు. బీహార్, ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే మిత్రపక్షాలు సంబురాలు చేసుకుంటున్నాయి. అదే సమయంలో బడ్జెట్‌పై విపక్షాలు మండిపడుతున్నాయి. ఈ ప్రభుత్వ బడ్జెట్ లో కుర్చీ కాపాడిన రెండు రాష్ట్రాలకే మేలు జరిగిందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే వ్యాఖ్యానించారు. యువత కోసం ప్రవేశ పెట్టిన పథకాలు.. కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన మ్యానిఫెస్టో నుంచి కాపీ పేస్ట్ చేశారని ఆరోపించారు. పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత మల్లికార్జున్ ఖర్గే విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ బడ్జెట్ చాలా నిరాశాజనకంగా ఉందన్నారు. రైతుల కోసం అనుకున్న మేరకు పథకాలు కేటాయింపులు లేవని పేర్కొన్నారు. రైల్వే ప్రమాదాల నియంత్రణపై బడ్జెట్‌లో ఎలాంటి ప్రకటన లేదన్నారు.

# స్నేహపూర్వక దేశాలకు భారీ సాయం..రూ.5,667.56 కోట్ల కేటాయింపు




ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూలై 23: ప్రధాని మోడీ 3.0 తొలి సాధారణ బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఇదిలా ఉండగా.. 2024-25 సాధారణ బడ్జెట్‌లో భారతదేశం స్నేహపూర్వక దేశాలకు భారీ ప్రయోజనాలు చేకూరనున్నాయి. ఈ ఏడాది బడ్జెట్‌లో విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు రూ.22,155 కోట్లు కేటాయించారు. ఇందులో అత్యధిక మొత్తాన్ని భూమిపై స్వర్గంగా భావించే పొరుగు
దేశం భూటాన్‌కు అందించాలని నిర్ణయించారు.గతేడాది విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు ?18,050 కోట్లు కేటాయించారు. అయితే ఇప్పుడు దాన్ని రూ.29,121 కోట్లకు పెంచారు. భారత ప్రభుత్వం 2023-24 బడ్జెట్‌లో స్నేహపూర్వక దేశాలకు రూ. 5,848.58 కోట్లు కేటాయించింది. తరువాత అది ? 6,541.79 కోట్లకు సవరించబడింది. ఈ ఏడాది 2024-25 బడ్జెట్‌లో స్నేహపూర్వక దేశాలకు రూ.5,667.56 కోట్లు ఇవ్వనున్నారు.


ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించిన బడ్జెట్ ప్రకారం, భూటాన్‌కు 2024-2025లో ? 2,068.56 కోట్ల సహాయం అందించబడుతుంది. మాల్దీవులతో సంబంధాలు దెబ్బతిన్నప్పటికీ.. 2024-25 బడ్జెట్‌లో భారతదేశం ?400 కోట్లు ఇవ్వనున్నట్లు ప్రకటించింది. అయితే, 2023-2024 ఆర్థిక సంవత్సరానికి సవరించిన బడ్జెట్‌లో, ?770.90 కోట్ల మొత్తాన్ని మాల్దీవులకు అందించారు. భారత ప్రభుత్వం ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్‌లకు కలిపి రూ.320 కోట్లు ఇవ్వనుంది.

# ఈ బడ్జెట్ అన్ని వర్గాలది.. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారడమే లక్ష్యం..బడ్జెట్‌పై ప్రధాని నరేంద్రమోదీ




ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూలై 23: కేంద్ర బడ్జెట్ 2024 సమాజంలోని అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూరుస్తుందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. మంగళవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రూ.48.21 లక్షల కోట్లతో 2024-25 బడ్జెట్ ప్రవేశపెట్టారు. భారతదేశ అభివృద్ధికి ఈ బడ్జెట్ పునాది వేస్తుందని ప్రధాని అన్నారు. " ఈ బడ్జెట్ సమాజంలోని అన్ని వర్గాలకు సాధికారత చేకూరుస్తుంది. ఇది గావ్, గరీబ్, కిసాన్ (గ్రామం, పేదలు, రైతులు) ప్రయోజనం పొందుతుంది. ఇది విద్య మరియు నైపుణ్యానికి కొత్త స్థాయిని ఇస్తుంది, యువతకు కొత్త మార్గాలను తెరుస్తుంది. ఈ బడ్జెట్ మధ్యతరగతి వారికి కొత్త బలాన్ని ఇస్తుంది" అని ఆయన అన్నారు. ఆర్థిక మంత్రి బడ్జపెట్ ప్రవేశపెట్టిన తర్వాత ప్రధాని మాట్లాడుతూ.. ఇది ఉద్యోగాలకు ప్రోత్సాహం ఇస్తుందని చెప్పారు. ఈ బడ్జెట్‌లో మహిళలకు ప్రాధాన్యత ఇచ్చామని, మహిళ నేతృత్వంలో అభివృద్ధికి, శ్రామిక శక్తిలో మహిళలకు మరింత భాగస్వామ్యానికి దోహదపడుతుందని చెప్పారు. అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించడంతో పాటు మౌలిక సదుపాయాలపై పెట్టుబడిని పెంచినట్లు చెప్పారు.

# మధ్యప్రదేశ్‌లో ఘోరం.. గర్భిణీని ముక్కలుగా నరికి కాల్చేసిన వైనం



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 23: మధ్యప్రదేశ్‌లో ఘోరం జరిగింది. కలకాలం తోడుగా ఉండాల్సి భర్తే కాలయముడయ్యాడు. గర్భిణీగా ఉన్న భార్యను ముక్కలు ముక్కలుగా నరికి సజీవదహనం చేశాడు. ఈ ఘటన మధ్యప్రదేశ్‌లోని రాజ్‌గఢ్ జిల్లాలో చోటుచేసుకుంది.23 ఏళ్ల రీనా.. తాండి ఖుర్దాకు చెందిన మిథున్ తన్వార్‌ను ఐదేళ్ల క్రితం వివాహం చేసుకుంది. ఈమెకు ఏడాదిన్నర కుమార్తె ఉంది. ప్రస్తుతం నాలుగు నెలల గర్భిణీగా ఉంది. అయితే ఇటీవల భర్త, అత్తమామల నుంచి వేధింపులు మొదలయ్యాయి. అదనపు కట్నం తీసుకురావాలని వేధిస్తున్నారు. ఇటీవల భర్త భూమి కొనుగోలు చేశాక.. ఆ వేధింపులు మరింత ఎక్కువయ్యాయి. అప్పు తీర్చేందుకు మరింత డబ్బు తీసుకురావాలని తగాదా పెట్టుకున్నారు. దీంతో రెచ్చిపోయిన భర్త, అత్తమామలు.. గర్భిణీగా ఉన్న రీనాను ముక్కలు.. ముక్కలు నరికి.. దహనం చేశారు. ఇతర బంధువుల సమాచారంతో బాధితురాలి కుటుంబ సభ్యులు వచ్చి చూడగా.. మంటల్లో కాలిపోతున్న రీనాను చూసి గుండెలు అవిసేలా ఏడ్చారు. అప్పటికే ఆమె 80 శాతం కాలిపోయింది. ఇంతలో అక్కడ నుంచి భర్త, అతడి కుటుంబ సభ్యులు పరారయ్యారు. బాధితురాలి కుటుంబ సభ్యులు.. వరకట్న వేధింపులతో చంపేసి.. దహనం చేశారని ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిందితుల కోసం గాలిస్తున్నారు.

# ఇది "కుర్చీని కాపాడుకునే", "కాపీ పేస్ట్" బడ్జెట్..కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ సెటైర్లు



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూలై 23: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ 2024-25పై ప్రతిపక్షాలు పెదవి విరిచాయి. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ దీనిని కాపీ పేస్ట్ బడ్జెట్‌గా అభివర్ణించింది. తమ మానిఫెస్టోలోని అంశాలనే బడ్జెట్‌లో నిర్మలా సీతారామన్ చదివి వినిపించారని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా బడ్జెట్‌పై విమర్శలు గుప్పించారు. ఇది పదవిని కాపాడుకునే బడ్జెట్‌గా అభివర్ణిస్తూ 'కుర్సీ బచావో" బడ్జెట్ అంటూ ఎద్దేవా చేశారు. మిత్ర పక్షాలను బుజ్జగించేందుకు బడ్జెట్ ప్రవేశపెట్టారని అన్నారు. వ్యాపారవేత్తలకు మాత్రమే ప్రయోజనమని, సామాన్య భారతీయులకు ఎలాంటి ఉపశమనం లభించలేదని చెప్పారు. ఏపీ కి ప్రయోజనాలు కల్పించారని పరోక్షంగా అదానీ ,అంబానీలను ప్రస్తావించారు. కాంగ్రెస్ మేనిఫెస్టో నుంచి కాపీ పేస్ట్ చేశారని రాహుల్ గాంధీ అన్నారు.కాంగ్రెస్ మేనిఫెస్టో నుంచి కేంద్రం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కాపీ పేస్ట్ చేశారని అన్నారు. నిరుద్యోగం నిర్మూలించేందుకు కాంగ్రెస్ మేనిఫెస్టో పేర్కొన్న స్కీములను బడ్జెట్‌లో ప్రస్తావించారని చెప్పారు. " గురువు ఎప్పుడూ గురువే" అని ఆ పార్టీ నేత జైరా రమేష్ అన్నారు. తెలంగాణ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ఊసే లేదని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ శత్రుఘ్ను సిన్హా అన్నారు.

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
బుధవారం 24 జులై2024


# నెక్ట్స్ లెవెల్లో 'కంగువా' .. ఫైర్ సాంగ్ రిలీజ్!





ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 23: కోలీవుడ్ స్టార్ హీరోల్లో సూర్యకి ఒక ప్రత్యేకత ఉంది. కమల్ .. విక్రమ్ తరువాత కొత్తదనానికి ప్రాధాన్యతనిచ్చే హీరోగా ఆయన కనిపిస్తాడు. ప్రయోగాలు చేయడానికి సాహసించే హీరోగా అభిమానులు ఆయన గురించి చెప్పుకుంటూ ఉంటారు. అలాంటి సూర్య నుంచి ఆయన తాజా చిత్రంగా 'కంగువ' రానుంది. ఈ సినిమా నుంచి సూర్య ఫస్టు పోస్టర్ వచ్చిన దగ్గర నుంచి అంతా ఆసక్తిని కనబరుస్తూ ఉన్నారు. అందుకు కారణం ఈ సినిమా కంటెంట్ చరిత్రకు సంబంధించినది. సూర్య లుక్ డిఫరెంట్ గా ఉండనుంది. శివ దర్శకతంలో రూపొందుతున్న ఈ సినిమాను, అక్టోబర్ 10వ తేదీన పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయనున్నారు. ఆ దిశగా పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం సూర్య పుట్టినరోజును పురస్కరించుకుని, ఈ సినిమా నుంచి 'ఫైర్ సాంగ్'ను రిలీజ్ చేశారు. 'ఆది జ్వాలా .. అనంత జ్వాలా' అంటూ ఈ పాట సాగుతోంది. దేవిశ్రీ స్వరపరిచిన ఈ పాటకి శ్రీమణి సాహిత్యాన్ని అందించగా, అనురాగ్ కులకర్ణి ఆలపించాడు. దసరాకి వస్తున్న ఈ సినిమా, కొత్త రికార్డులు క్రియేట్ చేస్తుందేమో చూడాలి.

**చూసి ముర్వాలే**

# డిప్యూటీ సీఎం పవన్ డేట్స్ కోసం నిర్మాతలు వెయిటింగ్..!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 23: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కూటమితో జతకట్టి ఎన్నికల్లో సంచలన విజయం సాధించారు పవన్‌కళ్యాణ్. జనసేన బరిలో నిలిచిన 21 స్థానాలకు గాను 21 స్థానాలు గెలిచి చరిత్రను తిరగరాశాడు జనసేన అధ్యక్షుడు. చంద్రబాబు నాయుడు గెలుపులో కీలక పాత్ర వహించిన ఆయనకు ఏపీ డిప్యూటీ సీఎం పదవి వరించింది. అయితే ఇక అప్పటినుండి పవన్ కళ్యాన్ డీప్యూటి సీఎం హెూదాలో ప్రజాసేవలోనే నిమగ్నమయ్యాడు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పరిష్కారించాల్సిన సమస్యలపై దృష్టి సారించాడు.అయితే ఇటు సినిమాల్లో పవన్‌కళ్యాన్ హీరోగా మొదలుపెట్టి షూటింగ్‌లు మధ్యలో ఆగిపోయిన సినిమాలు ఆయన పూర్తిచేయాల్సి వుంది. ఈ చిత్ర నిర్మాతలు ఆలెడ్రీ పవన్ సంప్రదించడం మొదలుపెట్టారు. ఇందులో హరి హర వీర మల్లు చిత్రం ఒకటి. ఈ చిత్రం షూటింగ్ ఎనభై శాతం పూర్తిచేసుకుంది. బ్యాలెన్స్ వర్క్ పార్ట్ కోసం నిర్మాత ఎ.ఎం. రత్నం పనన్ డేట్స్‌ను కోరుతున్నాడు. కేవలం ఒక పది రోజులు డేట్స్‌కేటాయిస్తే పవన్‌కళ్యాణ్ పార్ట్ షూటింగ్ పూర్తి అవుతుంది.దీంతో పాటు సుజిత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఓజీని చిత్రం షూటింగ్‌ను కూడా పవన్‌కళ్యాన్ పూర్తి చేయాల్సింది. ఈ సంవత్సరమే పవన్ అభిమానులకు ఆ సినిమాను చూపించాలనే ఉత్సాహంతో వున్నారు సుజిత్. ఇక హరీష్ శంకర్ దర్శకత్వంలో అత్యంత ప్రతిష్మాతక్మంగా రూపొందనున్న ఉస్తాద్ గబ్బర్‌సింగ్ ఓ రెండు షెడ్యూల్స్‌ను మాత్రమే పూర్తిచేసుకుంది. హరీష్ శంకర్ పవన్ కళ్యాణ్ బిజీని అర్థం చేసుకుని ఈ లోపుగా రవితేజతో మిస్టర్ బచ్చన్ కూడా పూర్తిచేశాడు.సో పవన్‌కళ్యాణ్ ఏపీ సమస్యలు పరిష్కరించే దిశలో వున్నారు. రాజకీయాల్లో బిజీగా వున్న పవన్‌ను డేట్స్ ఎలా అడగాలో తెలియక సతమతమవుతున్నారు. అయితే పవన్ మాత్రం తానే వీలు చూసుకుని షూటింగ్ చేద్దామనే చెప్పినట్లు తెలిసింది. నిర్మాతలు కూడా పవన్ కళ్యాణ్ డేట్స్ కోసం వెయిట్ చేస్తున్నారు.





## వంద కోట్ల రెమ్యునరేషన్‌తో కిమ్ కర్దాషియాన్.. అనంత్ పెళ్లి కోసం ముఖేష్ అంబానీ భారీ పారితోషికం

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 23: అమెరికాలో వినోద రంగంలో పాపులర్ నటి కిమ్ కర్దాషియాన్ ఇటీవల జరిగిన అనంత్ అంబానీ పెళ్లిలో సందడి చేసింది. ఈ వేడుకలో హాజరైనందుకు ముఖేష్ అంబానీ 100 కోట్ల రెమ్యునరేషన్ ఇచ్చారనే విషయం మీడియాలో వైరల్ అయింది.

## నువ్ బార్బీ బొమ్మకు చెల్లెలివా?... లేదా ప్రపంచ సుందరివా?



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 23: పటౌడీ వారసురాలు, ఖాందాన్ కుమార్తె సారా అలీ ఖాన్ కొత్త ఫోటోలను చూస్తే బార్బీ బొమ్మకు చెల్లెలివా అన్నట్టు ఉంది. ఆ ఫోటోల్లో ఆమె హాట్ అని కాంప్లిమెంట్స్ వస్తున్నాయి

## బాబోయ్.. అరియనా గ్లోరీ హాట్ పోజులు..




ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 23: బిగ్ బాస్ భామ అరియనా గ్లోరీ తాజాగా ఇలా హాట్ ఫోజులతో ఫొటోలు పోస్ట్ చేసింది.

## పరువాల జాతరతో చితక్కొట్టిన నిక్కి తంబోలి.... అర్ధనగ్నంగా అందాల ప్రదర్శన



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 23: చీకటి గదిలో చితక్కొట్టుడు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన నిక్కి తంబోలి.. తన లేటేస్ట్ ఫోటోషూట్‌తో పరువాల జాతరతో కుర్రకారును చితక్కొట్టింది.

## రామ్‌చరణ్ అభిమానులకు పండగే.. గేమ్ ఛేంజర్ నుంచి ఆసక్తికర అప్‌డేట్..



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 23: సినీ అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్న సినిమాల్లో 'గేమ్ ఛేంజర్' ఒకటి. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. ఈ సినిమా ఈ పాటికే ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది. అయితే.. పలు కారణాలతో వాయిదా పడుతూ పడుతోంది. డిసెంబర్‌లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు ఇటీవల నిర్మాత దిల్‌రాజు చెప్పాడు. అయితే.. తాజాగా ఈ చిత్ర సంగీత దర్శకుడు ఎస్- ఎస్ తమన్ ఓ ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ ఇచ్చాడు.జామ్ జంక్షన్ అనే ఓ మ్యూజిక్ ప్రోగ్రాంలో పాల్గొన్న తమన్ మాట్లాడుతూ గేమ్ ఛేంజర్ సినిమాకి సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్‌ను చెప్పారు. గేమ్ ఛేంజర్‌లో మొత్తం ఏడు పాటలు ఉంటాయని చెప్పారు. ఇప్పటికే విడుదలైన పాటలతో పాటు.. ఆగస్టులో మరో సాంగ్‌ను విడుదల చేయనున్నట్లు వెల్లడించాడు.ఇదిలా ఉంటే.. గేమ్ ఛేంజర్ లో రామ్ చరణ్ పాత్ర షూటింగ్ పూర్తయిందని సమాచారం. ఇంకో వారం రోజులు షూట్ చేస్తే మూవీ షూటింగ్ కూడా అయిపోతుందని తెలుస్తుంది. కియారా అద్వానీ, అంజలి లు హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమాని దిల్ రాజు అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.

PUBLISHED AND PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA ..Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad,Telangana - 500013.
RNI NO. T/TG/2024/ 1093 ..Mobile No : 7013794396, 9949152838 ,Website : www.eyyaltynews.comEMAIL ..ramannews9@gmail.com.